## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXII/76/2021**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 25.09.2021 (శనివారం) నుండి 29.09.2021 (బుధవారం) వరకు**

## గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

## భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 26-33 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 29-34 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## హెచ్చరిక:

- రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.
- రాష్ట్రంలో ఐదు రోజులలో కొన్ని చోట్ల ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి.

### వరి

- వరిలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు వ్యాప్తిచెందకుండా నివారించుటకు 0.4 గ్రా. అగ్రిమైసిన్ లేదా 0.2గ్రా. ప్లాంటోమైసిన్ మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో మానిపండు తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు 1 మి.లీ. ప్రొపికోనజోల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో అగ్గితెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మి.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



వరిలో అగ్గి తెగులు

## ప్రత్తి

- ఆకుమచ్చ తెగులు మరియు రసం పీల్చే పురుగుల నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ + 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కాయ కుళ్ళు తెగులు మరియు బ్యాక్టీరియా నల్ల మచ్చ తెగులు సోకుటకు అనుకూలం, నివారణకు 10 లీటర్ల నీటికి 1గ్రా. పాషామైసిన్ లేదా 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మరియు 30 గ్రాములు కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును కలిపి 15 రోజుల వ్యవధిలో మూడు సార్లు పిచికారి చేసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి మారతాయి. నివారణకు 10 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ మరియు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి 10రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

## కంది

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో ఫైటోఫ్తోరా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, తెగులు గమనించిన చోట వ్యాప్తి నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను పూర్తిగా తడపాలి.
- ఆకుమచ్చ తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
    - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 24 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా.

థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.

- ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా క్లోరాన్‌ట్రినిలిప్రోల్ 0.4 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.



మొక్కజొన్నలో కత్తెర పురుగు

## సోయాచిక్కుడు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో ఆకుమచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 2.5 గ్రా. కార్బెండజి మ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయాచిక్కుడులో కాండం తొలుచే ఈగ మరియు పెంకు పురుగు గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 2 మి.లీ. క్వినాల్ ఫాస్ + 5 మి.లీ. వేప గింజల కషాయం (NSKE) లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5 మి.లీ. క్లోరి పైరిఫాస్ లేదా 1 మి.లీ. నోవల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కూరగాయలు

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకుటకు అనుకూలము. తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

## పశుపోషణ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
- గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR
- ఆవులు మరియు గేదెలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231